# తెలంగాణ విముక్తి యోధుడు ధర్మభిక్షం




3 లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 27 | మార్చి | 2025
పేజీలు 8

# కుప్పకూలిన ఆరంతస్తుల భవనం







- తప్పిన పెను ప్రమాదం
- శిథిలాల కింద ముగ్గురు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- సంఘటనా స్థలానికి చేరుకున్న కలెక్టర్, ఎస్‌పి
- పరారీలో భవన నిర్మాణ దారుడు
- ఫిర్యాదులు అందినా పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం పట్టణంలోని రామాలయానికి అతి సమీపంలో గల బోనాల వారి వీధిలో అనుమతులు లేకుండా నిర్మితమవుతున్న ఆరు అంతస్తుల భవన ఒక్క సారిగా బుధవారం కుప్పకూలింది. ఉన్నపాటుని పై నుండి క్రిందికి కూలిపోవడంతో గ్రౌండ్ ఫ్లోర్‌లో కూలీ పనులు చేస్తున్న ముగ్గురు శిథిలాల క్రింద ఉండిపోయినట్లు తెలుస్తోంది. వారు మృతి చెందార, సజీవంగా ఉన్నారా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల ప్రకారం. భద్రాచలం పట్టణంలో గ్రామపంచాయితీ కార్యాలయం, రామాలయం, తహశిల్దార్ కార్యాలయం, ఏఎస్‌పి కార్యాలయానికి అతి సమీపంలో బోనాలవారి వీధిలో గత నాలుగేళ్లుగా ఓ బహుళ అంతస్తు నిర్మాణం అవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా ఆరు అంతస్తులు వేయగా అ భవన నిట్టనిలువుగా కనురెప్పపాటున కూలిపోయింది. శ్రీపతి శ్రీనివాసరావు అనే వ్యక్తి, శ్రీపతి నేషనల్ ట్రస్ట్ పేరుతో విజయ కనకదుర్గ భవాని ఆలయం, అనుబంధ ఆలయాన్ని దాతల విరాళాలతో నిర్మిస్తున్నారు. అక్కడ ఉన్న పాతభవనాన్ని కూల్చేసి ఆదే ప్రదేశంలో పాత పునాదులు, పాత ఫిల్లర్లసైజుల ఆధారంగానే ఆరు అంతస్తులు వేశారు. నిర్మాణసమయంలో పాతపునాదులను ఎలాంటి పటిష్టం చేయకుండానే

మిగతా 2లో..

# తస్మాత్ జాగ్రత్త



(ఫైల్)

- తరచూ ప్రమాదాలు
- బాధితులంతా కూలీలే

**ప్రజాపక్షం/ఖమ్మం :** వరుస ప్రమాదాలు వ్యవసాయ కూలీల కుటుంబాలను కలవరపరుస్తున్నాయి. గడిచిన రెండు మాసాల కాలంలో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఏడెనిమిది ప్రమాదాలు జరగడం నలుగురు ప్రాణాలను కోల్పోవడం జరిగింది. వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలు దూర ప్రాంతాలకు వెళ్తున్నారు. మిర్చి, మొక్కజొన్న పనులతో పాటు ఇతర వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తున్నారు. గ్రామాల నుంచి ఆటోలు, ట్రాలీలలో ఎక్కువగా వెళ్తున్నారు.

మిగతా 2లో..

## గిరిజన వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడం అభినందనీయం

- బ్రోచర్ ఆవిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి



2 లో

## ఆడపిల్ల పుట్టడం అదృష్టం

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు

-మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం





2 లో

# కుప్పకూలిన ఆరంతస్తుల భవనం





(మొదటిపేజీ తరువాయి)

అంతపెద్ద భవన నిర్మాణానికి పూనుకున్నారు. కాగా నిర్మాణం చేపడుతున్న వ్యక్తి శ్రీనివాసరావు ఆయన కుటుంబ సభ్యులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఈ భవన నిర్మాణంపై తొలినాళ్ల నుండి అనేక అభ్యంతరాలు ఉండటంతో పంచాయితీ అధికారులు భవన నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని నోటీసులు జారీ చేసినప్పటికీ వారి కళ్లు కప్పి లోపల పనులు చేస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా బుధవారం కూలీ పనులు నిర్వహిస్తున్న తాపీ మేస్త్రీ ఉపేందర్‌తో పాటు మరో ఇద్దరు కూలీలు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కూలిపోయిన భవన క్రింద ఎంత మంది ఉన్నారు, ఎంతమంది ప్రాణాలతో ఉన్నారు అనేది శిథిలాలు తొలగిస్తేగానీ చెప్పలేకుండా ఉంది. పట్టణ నడిబొడ్డున,1/70 చట్టం అమల్లో ఉన్న ప్రాంతంలో అంతపెద్ద భవనాన్ని నిర్మిస్తుంటే అధికారులు చర్యలు తీసుకోక పోవడం విడ్డూరంగా ఉంది, దీనిపై ఇటీవల ఐటిడిఏ పిఓ సైతం స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయితీ అధికారిని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆయన తన పై అధికారి ఆదేశాను సారం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు ప్రచారం సాగుతోంది. సదరు భవన నిర్మాణదారులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ ప్రశ్నించిన వారిపై పలుమార్లు ధౌర్జన్యాలకు పాల్పడినట్లు చెప్పుకుంటున్నారు. అధికారులు నోటీసులు ఇచ్చినా పలుకుబడి ఉపయోగించి పనులు కానిచ్చేస్తున్నాడు. చుట్ట ప్రక్కల వారు పలుమార్లు దీనిపై అభ్యంతరాలు . పలు రాజకీయ పార్టీలు, ఇతర సంఘాల వారు, అధికారులకు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ భవన నిర్మాణం యదేశ్చగా సాగిపోయి ఆఖరికి కుప్పకూలింది.

**తప్పిన పెనుప్రమాదం...**

భవన కుప్పకూలిన ప్రదేశంలో పెను ప్రమాదం తప్పినట్లే అని చెప్పవచ్చు. బోనాలవారి వీధి చాల పురాతనమైంది. ప్రస్తుతం నిర్మాణం అవుతున్న భవన ప్రదేశంలో 40 ఏళ్ళనాటి పాతభవనం ఉంది. దానిని తొలగించే ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారు. కాగా నిర్మాణం అవుతున్న అతి పెద్ద భవనాన్ని అనుకుని అనేక ఇళ్లలో చాలా మంది నివాసం ఉంటున్నారు. కాగా భవనం ఒక్క సారిగా పై నుండి క్రిందికి కుప్పకూలింది. అదే ఏవైపుకు కూలిన ఇళ్లపై పడి పెను ప్రమాదం జరగడమే కాకుండా పెద్ద ఎత్తున ప్రాణ నష్టం వాటిల్లేది. దీంతో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**చేరుకున్న అధికారులు, సహాయక చర్యలు...**

ఆరు అంతస్తుల భవనం కుప్పకూలి పోవడంతో ఒక్క సారిగా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనానికి దారి తీసింది. దీంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తూ సహాయక చర్యలు చేపట్టారు. క్రైన్ల సహాయంతో ఆరు అంతస్థుల శిథిలాలను తొలగిస్తున్నారు.

# తస్మాత్ జాగ్రత్త

(మొదటిపేజీ తరువాయి)

డ్రైవర్ల అనుభవ లేమి, అతివేగం ప్రమాదాలకు కారణమవుతుంది. బోనకల్ వద్ద జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తే ఇద్దరు ప్రాణాలను బలిగొన్నది. ఇటీవల జరిగిన అన్ని ప్రమాదాల్లోనూ డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదాలకు కారణమని స్పష్టమవుతుంది. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాల పరిస్థితి ప్రమాదాల తర్వాత దయనీయంగా మారుతుంది. కూలో నాలో చేసి కుటుంబాలను పోషించే వారు ప్రమాదంలో ప్రాణాలను కోల్పోయిన తర్వాత ఆ కుటుంబాలు వీధినపడుతున్నాయి. గాయపడ్డ వారి పరిస్థితి దయనీయం. కూలీ చేస్తే తప్ప ఇల్లు గడవని పరిస్థితుల్లో గాయాలపాలై మంచాలకే పరిమితమవుతున్నప్పుడు ఆర్థికంగా చితికి పోతున్నారు. ఈ ప్రమాద ఘటనలు ఆయా కుటుంబాల్లో విషాదాన్ని మిగులుస్తున్నాయి. వ్యవసాయ కూలీల తరలింపు విషయంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సైతం దృష్టి సారించాల్సి ఉంది. లెక్కకు మించి కూలీలను ఎక్కించుకోవడం అతి వేగంగా నడపడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహన సామర్థ్యానికి తగినట్లుగా కూలీలను వాహనాల్లో ఎక్కించాల్సి ఉంది. వాహన డ్రైవర్లు అనుభవ లేమితో వాహనాలను నడపడం చేస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహన డ్రైవర్ల లైసెన్స్‌ను ఖచ్చితంగా పరిశీలించాల్సి ఉంది. మైనర్లు కూడా వాహనాలను నడుపుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. జనాన్ని తరలించే వాహన డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉంది. కొన్ని ఆటోల డ్రైవర్లు తమ డ్రైవింగ్ సీటుకు ఇరువైపులా ఇద్దరు ముగ్గురిని కూర్చోబెట్టుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు కారణమవుతుంది. సౌండ్ సిస్టమ్స్‌లో పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెడుతూ వాహనాలను నపడం ఎదురుగా లేదా వెనక నుంచి వచ్చే వాహనాలను గుర్తించకపోవడంతో ఈ ప్రమదాలు జరుగుతున్నాయి. కూలీలు సైతం వాహన డ్రైవర్ల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే తప్ప విలువైన ప్రాణాలు కాపాడబడవు.

## గిరిజన వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడం అభినందనీయం

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన సాంప్రదాయ ఆచార వ్యవహారాలు ఖండాంతరాలకు వ్యాపింపచేసేందుకు ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం, గిరిజన తరతరాల వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడం అభినందనీయం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం శాసనసభ ఆవరణలో భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, ఎంఎల్‌ఏలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి శరత్, ఐటిడిఏ పిఓ రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, సమక్ష్యంలో సిఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివశిస్తున్న గిరిజనుల జీవన విధానాలు, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, వేషభాషలు , హస్తకళలు, పాతకాలపు వస్తువులు, వారి వ్యవసాయ విధానాలు ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు గిరిజన మ్యూజియం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. భద్రాచలంలో కొలువైన ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంపవిత్ర క్షేత్రంగా ఖ్యాతిగడించిందని, దేశనలు మూలల నుండి భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, ఇక్కడ ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు కావడంతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతే కాకుండా స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. గిరిజన సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం తప్పకుండా బాధ్యత తీసుకుంటుందని, అంతరించిపోతున్న సాంప్రదాయాన్ని నేటి యువతకు అందించేందుకు చేస్తున్న కృషి అభినీయం అన్నారు. ఇక్కడ మ్యూజియం ఏర్పాటు కీలకమైన ముందడుగు అని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం ప్రత్యేక శ్రద్ద తీసుకున్న ఐటిడిఏ పిఓ రాహుల్‌ను ఆయన అభినందించారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

**ప్రజాపక్షం/ఖమ్మం తల్లాడ :** ఆడపిల్ల పుట్టడం అదృష్టమని ఇంటిలో ఆడపిల్ల పుడితే శుభాకాంక్షలు తెలిపేవిధంగా ఖమ్మంజిల్లాలో మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రాపురం గ్రామంలో మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోత్ కృష్ణవేణి భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి ఒకటిన ఆడపిల్ల జన్మించింది. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తే తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటున్నానని ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు బాగా రాణిస్తున్నారని ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాల్లో అమ్మాయిలే ఉంటున్నారన్నారు. మన ఇంటిలో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి అవకాశాలలో బాగం కల్పించాలన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్లి గురించి ఆలోచించాలని ఆడ పిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలన్నారు. సునీత విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టిన జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి మంచి సందేశం అందించాలని మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలపాలనే లక్ష్యంతో నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం కృష్ణవేణి అత్త బానోత్ ఇందిర మాట్లాడుతూ ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజని జిల్లా కలెక్టర్ మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతని తెలిపారు. కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేస్తామని, అమ్మాయి పెద్దయిన తర్వాత కలెక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ చూపించి ఈనాటి విషయాలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్, డిహెచ్‌ఈడబ్ల్యూ సమ్రీన్, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడ బిడ్డ పుట్టిన ఇంటికి వెళ్లిన అధికారులు



**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని పాలేరు గ్రామంలో ఆడబిడ్డ పుట్టిన ఇంటికి ప్రభుత్వ అధికారులు వెళ్లి అభినందించారు. వివరాల్లోకి వస్తే ఆడపిల్ల పుడితే అందరం వచ్చి సన్మానించి అభినందిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మలిఖాన్ ఇటీవలే ప్రకటన చేశారు. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఆయా మండలాల అధికారులు, ఉద్యోగులు ఆడపిల్ల పుడితే ఆ బిడ్డ ఇంటికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో తంగెళ్ళ లక్ష్మినర్సులక్ష్మి దంపతులకు ఆడ బిడ్డ పుట్టింది. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీవో రామచంద్రయ్య, కార్యదర్శి హరీష్, కూసుమంచి మండలం ఏసీడీఎస్, మండల పరిషత్ అధికారులు పాలేరు గ్రామానికి చేరుకుని ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ఆడపిల్ల జననం లక్ష్మి దేవత జన్మించిందని పెద్దలు చెబుతుంటారని అన్నారు. సృష్టికే మూలమైన ఆడబిడ్డ జన్మించిందంటే ఆ ఇంట్లో సంబురం చేయాలని, జిల్లా కలెక్టర్ ముజ్మలిఖాన్ ఆదేశాలు మేరకు అధికార పక్షాన సంబరాలు చేస్తున్నామని తెలిపారు. ఆడపిల్ల పుట్టడం శుభసూచకమని అన్నారు.

# షెడ్యూల్ ట్రైబ్స్ మత్స్యకారులకు శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/కూసుమంచి :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహా రావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం (3వ బ్యాచ్) మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి 10 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం.శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ, మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మన ములుగు జిల్లా మత్స్యకారులందరూ సద్వినియోగ పరుచుకుని మరింత స్థాయికి ఎదగాలని కోరారు. బుధవారం కార్యక్రమంలో మత్స్యకారులు నగేష్ ఆక్వా ఫార్మ్ జుజ్జులరావుపేటలో వెనామీ రొయ్యల పట్టుబడి, పెంపకం గురించి, తెల్ల చేపల పెంపకం, పౌల్ట్రీ కం ఫిష్ కల్చర్ గూర్చి, రాజా ఫిషరీస్ అండ్ ఆర్చిడ్స్, నాచేపల్లి లో తెల్ల చేపలు మరియు రూప్ చందా చేపల పెంపకం గురించి మరియు వెంకటేశ్వర ఫిష్ ఫార్మ్ లో తెల్ల చేపలలో వచ్చే వివిధ రోగాల గురించి క్షేత్ర స్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు. పాలేరులో గల బద్రి ఐస్ ప్లాంట్ సందర్శించి ఐస్ తయారీ మరియు చేపలను పట్టుబడి చేసి ఎగుమతి చేసే సమయంలో ఐస్ వాడడం వలన కలిగే లాభాలను గురించి మత్స్య రైతులకు మత్స్య శాస్త్రవేత్త బి.రవీందర్ క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా పాలేరు చెరువులో నిర్మించిన పంజ రాలలో చేపల పెంపకం గురించి కూడా రైతులకు సంక్షిప్తంగా వివరించారు. అదే విధంగా మత్స్య పరిశోధన స్థానం పాలేరు ఖమ్మం జిల్లాలో మత్స్య రైతులు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో ఉన్న బయో ఫ్లాక్ టెక్నాలజీ, కోళ్లు, చేపల పెంపకం, తెల్ల చేప పిల్లల తయారీ కేంద్రం గూర్చి, రంగు చేపల గురించి మరియు ఆక్వాపోనిక్స్ సిస్టం గురించి మత్స్య పరిశోధన స్థానం పాలేరు శాస్త్రవేత్తలు రైతులకు సంక్షిప్తంగా వివరించారు.

# ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**-పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్షా కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్షకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిక్కాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న గణితం పరీక్షకు 250 మంది విద్యార్థులను కేటాయించగా 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని విద్యార్థులను చెక్ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ శేఖర్‌రావు, డిపార్ట్‌మెంట్ అధికారి శ్రీనివాసాచారి, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్‌ఏ (ఎం) సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విముక్తి యోధుడు ధర్మభిక్షం



**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన యోధులలో బొమ్మగాని ధర్మభిక్షం ఒకరని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మూడుసార్లు శాసన సభ్యునిగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన నిష్కలంక ప్రజా నాయకుడన్నారు. బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సమాజ చైతన్యం గురించి ఆలోచించిన ఘనుడని, సూర్యాపేట, నల్లగొండలలో హాస్టల్స్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారన్నారు. నిజాం పాలనలో తెలంగాణ ప్రజల ఇబ్బందులను చూసి నిజాంను గద్దె దింపాలని ఆల్ హైదరాబాద్ స్టూడెంట్ యూనియన్‌లో చేరారని సురేష్ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చినప్పుడు ధర్మభిక్షం కీలక భూమిక పోషించారని, ధర్మభిక్షంను ఐదున్నర ఏళ్ల పాటు ఘోర నిర్బంధాలకు గురి చేశారన్నారు. నిర్బంధాలకు వెరవక కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో కడ వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి  నల్లగొండ జిల్లాను ఎర్రగొండగా మార్చిన ఘనత ధర్మభిక్షానిదేనన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలని సురేష్ పిలుపునిచ్చారు. గీత పని వారల సంఘాన్ని స్థాపించి వారి హక్కులు, సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దూసరి శ్రీరాములు, తొండల సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, సైదా, మద్దోజు శ్రావణ్, ఇంద్రసేన, కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల పోరాటాలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/ మధిర :** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి, జిల్లా నాయకులు ఎం.ఎ.రహీం అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ మచ్చా హన్మంతరావు 27వ వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి మచ్చా హన్మంతరావు ఈ ప్రాంత ప్రజా సమస్యలపై పోరాడుతూనే పార్టీ ప్రజా సంఘాల బలోపేతం కోసం అనునిత్యం పరితపించేవాడన్నారు. మల్లారం గ్రామసర్పంచ్‌గా గ్రామానికి అనేక సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్, మచ్చా వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, పద్మ, కుటుంబసభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతో శ్రీ చైతన్య అవగాహన ఒప్పందం

**- ధన్యవాదాలు తెలిపిన కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని పొన్నెకల్లు పంచాయతీపరిధిలో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహణ ఒప్పందం కుదిరింది. దీనిని కళాశాల డీన్ డాక్టర్ వి. సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్..హైదరాబాద్‌లోని ఐటిహబ్‌లో ఇన్నోవేషన్ సెల్ సిఈఓ మిరాజ్ ద్వారా చేసుకున్నారు. ఏర్పాటు కానున్న సెంటర్ ఖమ్మం, మహబూబాద్, సూర్యాపేట జిల్లాలకు నోడల్ సెంటర్‌గా ఉండనుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం, తెలంగాణ టిజిఐసి డైరెక్టర్ కవితకు కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాయి గీతిక అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ వి. సుదర్శన్, డిప్లొమా ఇంఛార్జ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్, ఏఓ వైశాలి, డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ చిరంజీవి, శ్రీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడుతున్న వారికి ప్రాధాన్యతనివ్వండి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎప్పటి నుండో పార్టీలో ఉండి కష్టపడుతున్న వారికి నామినెటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ లు రాష్ట్ర పార్టీ వ్యవహార ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కోరారు. ఢిల్లీలో రైసానా రోడ్డులో గల యువజన కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌తో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ లు భేటీ అయ్యారు. క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టపర్చడం, నామినెటెడ్ పదవులపై చర్చించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నామినెటెడ్ పదవులను భర్తీ చేయాలని వారు కోరారు. ఎప్పటి నుంచో పార్టీలో కష్టపడుతున్న వారికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించి పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తిస్తామని తెలిపినట్లు వారు తెలిపారు.

# కార్యదర్శులకు బికెఎంయు నేతల వినతి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెకోడు, చింతపల్లి గ్రామాలకు చెందిన కార్యదర్శులకు సిపిఐ అనుబంధసంఘమైన(బి.కే.ఎం.యు) తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. దీనిని సీఎం రేవంత్‌రెడ్డి పేరుపై సమర్పించారు. ఇందులో భాగంగా వృద్ధులకు ఏప్రిల్ నుంచి రూ.4వేల ఫించన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకంలో కనీసం 20రోజులు పని చేయాలని నిబంధన తొలగింపు, భూమి లేని వ్యవసాయ కార్మికులకు వర్తింపు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2,500లు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉపాధి హామీ కింది పని దినాలు 200రోజులకు పెంచి, రోజు కూలీ 600వందలు వచ్చే విధంగా సవరింపు డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెంపుల సైదులు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, పగిళ్ల వీరభద్రం, కొలిచలం శ్రీను, ఆరెంపుల కొరివీరన్న, వెంకన్న, వీరయ్య, వెంకయ్య, దుర్గాల శ్రీను తదితరలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మా ఇంటి మణిదీపం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని గుదిమళ్లలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాని బుధవారం అట్టహాసంగా జరిపారు. ఆడపిల్ల పుట్టుకను పండుగల జరింపించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్  చేపట్టిన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక అధికారి జ్యోతి, ఎంపిడీఓ కుమార్ ఆడపిల్లకు జన్మనిచ్చిన పేరంపల్లి దివ్య,ఉదయ్‌కిరణ్‌ను శాలువతో సత్కరించి, ప్రశంస పత్రం అందజేశారు. అలాగే పండుగ వాతావరణం ఉట్టిపడేలా.. ఇంటిని వేడుకగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, ఏసిడీఎస్ సూపర్‌వైజర్లు షేక్ షకీరాబేగం, శశిశర్మిలదేవి, అంగన్వాడీ టీచర్లు కే. రాణి, బి. కనక, నాగలక్ష్మి , హెల్పర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఇఓ వై.ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని నాగవరప్పాడు ప్రాథమికోన్నత పాఠశాలనందు 7వ తరగతి విద్యార్థుల వీడ్కోల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. 7వ తరగతిస్థాయిలో ఫేర్వెల్ డే వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించటం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నతస్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాటూరు కాంప్లెక్స్ హెచ్ఎం సిహెచ్.శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు తోకా కృష్ణయ్య, సిహెచ్‌వి రవికుమార్, డి.లింగయ్య, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి ఎ.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని రాయపట్నం ఎంపియుపిఎస్ పాఠశాలను స్థానిక ఎంపిడిఓ బి.వెంకటేశ్వర్లుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తీరను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పాఠశాల హెచ్ఎంకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డేవిడ్‌రాజు,  ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, విజయ, జనార్ధన్‌రెడ్డి, విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన లింగాల



**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ మాజీ సర్పంచ్ అంకె అప్పారావు తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె భౌతికకాయాన్ని బుధవారం మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణసూరి అత్త మృతి చెందగా ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కటికల సత్యనారాయణరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, బోగ్యం ఇందిర, అబ్బూరి రామన్, కోటేశ్వరరావు, సైద తదితరులు పాల్గొన్నారు.

## గురకుల పాఠశాలలో బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధి కృష్ణాపురంలోని మహాత్మాజ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల విద్యాలయంలో బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.శ్రావణి బుధవారం ఒక ప్రకనటలో తెలిపారు. 2025 విద్యాసంవత్సరానికి 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ఆసక్తి గల వారు బోనఫైడ్, ఆధార్‌కార్డు, అభ్యర్థి ఫొటో, సంతకం, ఫోన్ నెంబర్, ఇమెయిల్ ఐడి, కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రం వంటి ఆధారాలతో ఆన్‌లైన్ వైబ్‌సెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## బొడ్రాయి ప్రతిష్ట మళ్లీ చేయాల్సిందే..!

### రాయగూడెంలో కొనసాగుతున్న వివాదం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని రాయగూడెం లో బొడ్రాయి ప్రతిష్ట ను మళ్లీ కొత్తగా చేపట్టాల్సిందేనని వేదపండితులు పేర్కొన్నారు. గత రెండు రోజుల నుంచి గ్రామంలో బొడ్రాయి ధ్వంసం ఘటన పై వివాదం చోటు చేసుకుంది. ధ్వంసం చేసిన ఐజాక్ మిషన్ ను గ్రామస్తులు అదుపులోకి తీసుకున్నారు. సదరు మిషన్ యాజమాని గ్రామ పెద్దల పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయటంతో వివాదం తారా స్థాయి కి చేరింది. గత రెండు రోజుల నుంచి గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల కు చెందిన పెద్దలు, మహిళలు పనులు మానేసి బొడ్రాయి వద్ద వందలాది. మంది తో ఆందోళన చేపడుతున్నారు. బుధవారం వేద పండితులు నుపిలిపించారు. బొడ్రాయి స్థాన భ్రంశం చెందినందున్న తిరిగి ప్రతిష్ట చేయాల్సిందేనని తెల్చి చెప్పారు. కాగా ధ్వంసం కు కారకుడైన వారిని నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కానీ సదరు వ్యక్తి ఒప్పుకోకపోవటంతో మిషన్ ను ఇచ్చేది లేదని గ్రామస్తులు తెల్చి చెప్పారు. దీంతో వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్స్ పంపిణీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రంజాన్ సందర్భంగా నేలకొండపల్లి పట్టణ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రంజాన్ కిట్స్ ను పంపిణీ చేశారు. పండుగ ను ప్రతీ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని ముస్లిం ప్రతినిధులు కమిటీగా ఏర్పడి, రంజాన్ రోజున అవసరమైన సామాగ్రిని ప్రతీ ఇంటికి అందించే కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రతినిధులు మాట్లాడారు. పండుగ ను ప్రతీ ఒక్కరూ సమానంగా జరుపుకోవాలని కిట్స్ ను ప్రతీ ఇంటికి చేర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్, వాజీద్, అబ్దుల్ నబీ, రఫీ, జాన్ మోహ్మద్, షేక్ భాసింసాహెబ్, సత్తార్, సైదా, మస్తాన్, సలాం తదితరులు పాల్గొన్నారు.

## మధ్యగేటు తెరిచినందుకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కమాన్‌బజార్, గాంధీచౌక్ ప్రాంతాల మధ్య ఉన్న రైల్వే గేటును తెరిచినందుకు త్రీటౌన్ పరిరక్షణ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కమిటీ ఆధ్వర్యంలో గేటు ప్రాంతాన్ని పరిశీలించి రైల్వే ఏడి ఎన్. రమేష్‌బాబుకు పుష్ప గుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. డ్రైనేజీ సమస్యపై ఆయనతో చర్చించారు. రైల్వే అధికారులతో, మున్సిపల్ కమిషనర్‌తో డ్రైనేజీ సమస్యపై చర్చిస్తామని ఏడి రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్‌ప్రతాప్‌లు మాట్లాడుతూ మధ్యగేటు తెరవడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. దీనివల్ల వ్యాపారులకు, స్థానికులకు ఎంతో ఉపయోగకరమన్నారు. దీనికి కృషి చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సిపిఐ, సిపిఎం, టిడిపి, బిజెపి నాయకులకు, చాంబర్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో రైల్వేగేటుకు సంబంధించి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆర్‌యుబి, ఆర్‌వోబిని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, వ్యాపార వర్గాల బాధ్యులు కాళ్ల పాపారావు, మన్నెం కృష్ణ, కార్పొరేటర్లు పసుమర్తి రాంమోహన్, వెల్లంపల్లి వెంకట్రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -సమ్మెను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కార్పెంటర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జేఏసి ఆధ్వర్యంలో అన్ని సంఘాలు కలిసి పనిచేస్తాయని నాయకులు తెలిపారు. కార్పెంటర్ల సమస్యలు పరిష్కరించాలని, పని రేట్లు పెంచాలని కోరుతూ ఈనెల 16 నుంచి కార్పెంటర్లు సమ్మె చేపట్టారు. సమ్మె ముగింపు సభ బుధవారం మోతీనగర్‌లోని టిఎం ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ కార్పెంటర్ మేస్త్రిల సమస్యల పరిష్కారానికి, పని రేట్ల పెరుగుదల కోరుతూ 10 రోజులుగా జేఏసి ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెను మూడు సంఘాల సభ్యులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్పెంటర్ మేస్త్రిలు, వర్కర్లు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారన్నారు. సమస్యల పరిష్కారానికి, రేట్ల పెరుగుదలపై మూడు సంఘాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని రాబోయే కాలంలో అన్ని సంఘాలు కలిసి కార్పెంటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందరూ కార్పెంటర్లు పెరిగిన ధరలను పటిష్టంగా అమలు చేయాలని ఒకే ధర తీసుకోవాలని వారు తెలిపారు. సమ్మెను విజయవంతం చేసిన అన్ని సంఘాల బాధ్యులు, కార్పెంటర్లు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్పెంటర్లు, వర్కర్లకు కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ బానాల వీరభద్రచారి, కార్పెంటర్ మేస్త్రిలు, వర్కర్స్ యూనియన్ ఖమ్మం అధ్యక్షులు దోనోజు పాపాచారి, ప్రధాన కార్యదర్శి దిగజర్ల వెంకన్న, కార్పెంటర్స్ సోమా నాగరాజు, దోనోజు శ్రీనివాసాచారి, నాగాచారి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టం కలిగించే కట్టడాలను తొలగించాల్సిందే..



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల ప్రధాన కూడలిలో ఉన్న పిఆర్ సీసీ రోడ్డు ఆక్రమణ విషయం ఆళ్లపల్లి అఖిలపక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరబోయిన సుబ్బారావు అధ్యక్షతన సిపిఐ, టిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కాంగ్రెస్ నాయకులు సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కూడలిలో ఉన్న సీసీ రోడ్డు ఆక్రమణ దారుడికి మద్దతుగా ఉన్నామని కొందరు సోషల్ మీడియా వేదికగా చేసుకుని మనోభావాలను దెబ్బతీసే విధంగా దూషణలకు దిగుతూ ఆరోపణలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకునేందుకు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజా ప్రయోజనాలకు అఖిలపక్షం ఎప్పుడు అండగా ఉంటుందని, వాటికి భంగం కలిగించే ఎంతటి వ్యక్తినైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలతో పాటు ఆక్రమించిన డ్రైనేజీ తొలగించేందుకు అఖిలపక్ష ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు ఆక్రమణ సమస్య మండలంలో ఉన్న అన్ని పార్టీల నాయకులను కలుపుకొని పరిష్కరించేది పోయి కొందరు మండలానికి సంబంధం లేని వ్యక్తుల ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అఖిలపక్షం అంటే మండలంలో ఉన్న అన్ని పార్టీలను కలుపుకొని సమావేశం ఏర్పాటు చేయాలని కేవలం ఒకటి రెండు పార్టీలే అఖిలపక్షం కాదని అన్నారు. ఇప్పటికైనా అఖిలపక్ష నాయకులపై ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఆక్రమణకు గురైన రోడ్లను పట్టా భూములైనప్పటికీ ప్రజా అవసరాల కోసం సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మహమ్మద్ ఆదామ్, హరి, నరెడ్ల ప్రవీణ్‌కుమార్ వర్మ, గోగ్గల లక్ష్మయ్య, పూనం రంగన్న, మెస్ గోపాల్, సిరినోముల శ్రీనివాసరావు, యనగంటి రమేష్, కసనబోయిన నరేష్, మలిపెద్ది లాజర్, బుద్ది సుభద్ర, సిపిఐ జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య, కోపరేటివ్ ఛైర్మన్ రామయ్య, బట్టు ప్రసాద్, సదానంద చారి, గౌరబోయిన సుబ్బారావు, సయ్యద్ ఆరీఫ్, రేసు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి




**ప్రజాపక్షం/కారేపల్లి:** అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సింగరేణి మండలం మాదారం గ్రామంలో నిర్వహించిన మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలల దాటిన ఇంత వరకు అర్హత కలిగిన వారికి ఆసరా పెన్షన్లు విడుదల చేయలేదని, అధికారంలోనికి రాగానే 4000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామన్న హామీని అమలు చేయకపోగా రాష్ట్ర వ్యాప్తంగా 1,75,000 పెన్షన్లు రద్దు చేశారని ఆరోపించారు. బోధకాలు బాధితులకు వికలాంగులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఆసరా పింఛన్లు కొత్త రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మార్చి 27న మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాకు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గుమ్మడి సందీప్, ఎన్‌వి రాకేష్, వేములపల్లి వీరన్న, రావుల నాగేశ్వరరావు, కొయ్యల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం మోకాళ్లపై కూర్చుని నిరసన



**ప్రజాపక్షం/ఇల్లందు:** మండల పరిధిలోని సీఎస్పీ బస్తీ రాజీవ్‌నగర్ శివారు ఇళ్లులేని నిరుపేదలు నిర్వహిస్తున్న నిరసనదీక్షలో 2వ రోజు సీపీఎం ఆధ్వర్యంలో తాగునీటి కోసం మన్యం మోహన్‌రావు అధ్యక్షతన మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా, మండల నాయకులు అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్‌కుమార్ మాట్లాడారు. గత ఆరేళ్లుగా గుడిసెలు వేసుకుని మరీ నివసిస్తూ తాగునీరు, మౌళిక వసతులు, విద్యుత్ లేక విష సర్పాల కాటుకు గురై, చలికి, ఎండకు, వానలకు అవస్థలు పడుతున్నా ప్రభుత్వం, పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న పేదలకు తాగునీరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈ దీక్షలో నాయకులు తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేశ్, సుల్తానా, ఆలేటి సంధ్య, కల్లెపల్లి మరియా, రాజు, వరగంటి రాజమౌళి సంఘీభావం తెలపగా దీక్షలో వీరభద్రం, వెంకన్న, ససంతోష, సుజాత, కమల, కోటమ్మ, నీల, రాణి, జ్యోతి ఉన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను 21ఏరియాలో ఏర్పాటు చేయాలని వినతి



**ప్రజాపక్షం/ఇల్లందు:** ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను 21ఏరియాలో ఏర్పాటుచేయాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టణానికి అతి సమీపంలోని పాఖాల రోడ్డు 21పిట్ ఏరియాలోని సింగరేణి స్థలంలో ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో వారి చదువు దృశ్య అనువైన ప్రదేశంగా ఉంటుందని దాదాపు 30ఎకరాలలో ఉన్న సింగరేణి స్థలంలో నిర్మాణం చేస్తే విద్యార్థులు చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటీవల రెవెన్యూ, నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఐటీఐ, వైద్యశాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి ఇంటిగ్రేటెడ్ స్థలంలో నెలకొన్న వివాదంతో దాన్ని నిలిపివేశారని, ప్రభుత్వం ఇల్లందుకు అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇలాంటి ప్రదేశాలలో పెడితే బాగుంటుందని, ఇప్పటికే చాలా సంస్థలు తరలిపోవడంతో ఇల్లందు ప్రాంతం వెనకబడి ఉందని, ప్రభుత్వం అందిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని కూడా కోల్పోతే మరింత వెనకబడి భవిష్యత్తు తరాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని స్థలాన్ని పరిశీలించి ఇక్కడే నిర్మాణం చేపట్టాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మట్టల రత్నాకర్, గుగులోత్ రాందాస్, ముక్కు శ్రీవేద్, వాసం వినీత్, దేవరరకొండ నవీన్, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తివారి తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల ఆశాజ్యోతి అమరజీవి ధర్మభిక్షం



**ప్రజాపక్షం/ఇలందు:** తెలంగాణ సాయుధ పోరాట యోధుల గీ పనివారుల సంఘం వ్యవస్థాపకులు, కల్లుగీత కార్మికుల ఆశాజ్యోతి అమరజీవి ధర్మభిక్షం అని గీత పనివార్ల సంఘం, సీపీఐ జిల్లా నాయకులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, దేవరకొండ శంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని విఠల్‌రావు భవన్‌లో ధర్మభిక్షం 14వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నల్గొండ జిల్లా ఎంపీగా ఆ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, గీత కార్మికులు పడుతున్న కష్టాలను చూడలేక గుత్తేదారు విధానాన్ని రద్దు చేసి సహకార సంఘాల ఏర్పాటు చేసిన ఘనత ధర్మభిక్షందే అని, మూడుపన్నుల విధానాన్ని రద్దు చేసి ఒకే పన్ను విధానాన్ని తీసుకొచ్చిన ఘనడన్నారు. ఆయన నీతి, నిజాయితీని గుర్తించి బొమ్మగాని ధర్మభిక్షం అనే పేరుకు బదులు ఆయన ఇంటిపేరునే తీసేసి ధర్మభిక్షంగా మార్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాసరావు, అమాలి సంఘం నాయకులు బజారు ఆంజనేయులు, గౌడ సంఘం నాయకులు ఈర్ల రవి, రమేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్పొరేట్ ఏరియాలో సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎంపర్సనల్ ఐఆర్ పిఎం ఛాంబర్ నందు బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం పర్సనల్, ఐఆర్, పిఎం వెల్ఫేర్ కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్‌టియూసి నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. మెయిన్ హాస్పిటల్‌లోని క్యాజువాలిటీ వార్డులో తగినన్ని మల్టీ పారామీటర్ మానిటర్లను ఏర్పాటు చేయాలి. కంపెనీ రెఫరల్ కింద చికిత్స చేయించుకున్నప్పుడు ప్రిస్క్రిప్షన్‌లో సూచించిన మందుల ను యొక్క సరఫరా చేయాలని లేదా స్థానికముగా కొనుగోలు కోసం సదుపాయం కల్పించడం. ప్రకారం కంపెనీ రెఫరల్ చికిత్స కోసం వెళ్లినప్పుడు ఏకమొత్తంగా చెల్లింపు చేసే లోకల్ కన్వేయన్స్ ఛార్జీలు రూ.300/ ను ప్రస్తుత చార్జీల ప్రకారం ఎటువంటి బిల్లులు పత్రాలు లేకుండా పెంచాలి. అధికారుల వలె ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులకు కూడా వారి వారి సొంత ఊరి స్థలాన్ని మార్చుకోవటానికి ఒక సారి అవకాశాన్ని కల్పించాలి. మెయిన్ హాస్పిటల్ క్యాజువాలిటీ వార్డు నందు వాటర్ ప్యూరిఫైయర్ ను ఏర్పాటు చేయాలి. సెంట్రల్ వర్క్‌షాప్‌లో మౌల్డింగ్ పనులకు సిలికా ఇసుక అందుబాటులో లేకపోవడంతో, సాధారణ ఇసుకను ఉపయోగించి మౌల్డింగ్ పనులు జరుగుతున్నాయి. ఫలితంగా ఉత్పత్తుల నాణ్యత తక్కువగా ఉంది కావున తగినంత సిలికా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలినీ చెప్పారు. సెంట్రల్ వర్క్‌షాప్ మరియు ఆటోమొబైల్ వర్క్‌షాప్‌లో నూతన సెక్యూరిటీ గదిని నిర్మించాలి అన్నారు. చిన్న పిల్లల వార్డులో భద్రతా కొరకు సైడ్ గార్డులతో పడకలను ఏర్పాటు చేయాలి. అత్యవసర సందర్భాలలో కాల్‌లు ఫిర్యాదులను స్వీకరించడం కొరకు మాత్రమే ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో మొబైల్ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. పైన పేర్కొన్న తొమ్మిది అంశాలపై సుధీర్ఘముగా సమీక్షించి సంస్థ పరిధిలో ఉన్న మేరకు వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని జిఎం పర్సనల్, ఐఆర్,పిఎం వెల్ఫేర్ కవితా నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం ఐఈ సిహెచ్.వెంకయ్య, ఏజిఎం పర్సనల్జి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం పర్సనల్ ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం పర్సనల్బి, రాజ గోపాల్, డిజిఎం సివిల్ పి.రాజ శేఖర్, ఈఈ సివిల్ క్రాంతి, ఐఎన్‌టియూసి కార్పొరేట్ ప్రతీధులు సంజయ్, లలిత లక్ష్మి, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో జరగాలని హౌసింగ్ పీడీ శంకర్ అన్నారు. మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇల్లును బుధవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కల సహకారం నెరవేరుతున్నందున మంజూరైన ప్రతి ఇల్లు కూడా నిర్మాణ విషయంలో రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఇంటి నిర్మాణ విషయంలో ఖాళీ స్థలాల్లో ఉన్న వారు వెంటనే నిర్మాణ పనులు కొనసాగించాలని తెలిపారు. అర్హత కలిగిన కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధికారులను సంప్రదించి నిర్మాణం చేయించుకోవాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన ఇల్లు నిర్మాణాలు పూర్తి కావాలని అందుకు అధికారులు దగ్గరుండి చూసుకోవాలని సూచించారు. నిర్మాణం జరుగుతున్న సమయంలో విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సింగరేణి ఉద్యోగులకు రాత పరీక్ష



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ నందు వివిధ విభాగాలలో పని చేస్తూ ఆఫీస్ అటెండర్ చేయుటకు ఆసక్తి, అర్హత గల అంతర్గత ఉద్యోగుల కొరకు బుధవారం సీఈఆర్ క్లబ్, భద్రాద్రి స్టేడియం పివి కాలనీ నందు వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ , ఏరియా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం (ఐఈడి) కె వెంకటరావు లు కలిసి ముందుగా సీల్డ్ కవర్లో ఉన్న ప్రశ్నావళిని ఓపెన్ చేసి అభ్యర్థులకు అందజేశారు. 4 పోస్టుల కోసం 09 మంది అభ్యర్థులు హాజరు కాగా వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 4 అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. పూర్తి పారదర్శకంగా జరిగిన ఇట్టి పరీక్ష ఫలితాలను బుధవారం సాయంత్రం 5:00 గంటలకు నోటీస్ బోర్డు ద్వారా తెలియజేశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఏరియాలో ఉన్న ఖాళీలకు అనుగుణంగా ప్యూన్ ఉద్యోగంలో నియామకం చేపట్టడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్)అధికార ప్రతినిధి ఎస్ రమేశ్ తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణకు సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ మరియు గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్‌గా ఖాజా మొయినుద్దీన్ నియామకం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ లో ఐ.ఎన్.టి.యూ.సీ కొత్తగూ డెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఐ.ఎన్.టి.యూ.సి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జిగా ఖాజా మొయినుద్దీన్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గా నియమించుటకు సహకరించిన ఐ.ఎన్.టి.యూ.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఫిట్ సెక్రటరీ రామారావు, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ నాయకులకు, సత్తుపల్లి ఐ ఎన్టీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## ముత్యాల తలంబ్రాల బ్రోచర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వెళ్ళలేని వారి ఇంటి వద్దకు ముత్యాల తలంబ్రాలను ఆర్.టి.సి కార్గో ద్వారా భక్తులకు అందించేందుకు సంబంధించిన బ్రోచర్‌ను సత్తుపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ జె. శ్రీనివాసరావు బుధవారం ఆవిష్కరించి, ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని వారి సౌకర్యార్థం టీ జిఎస్ ఆర్‌టిసి కార్గో ద్వారా కేవలం రూ.151/లకి ఇంటి వద్దకు తలంబ్రాలు అందించటం సంతోషకరమైన విషయమని, కోటి జన్మల పుణ్యఫలం ఉంటే కాని ముత్యాల తలంబ్రాలను స్వీకరించే భాగ్యం దక్కదన్నారు. ఈ సందర్భంగా టిజిఎస్ ఆర్.టి.సి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ మునీర్ పాషా, ఏడిసి వెంకటయ్య, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనంద్, హోంగార్డ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయికి చేరుకోవడమే లక్ష్యం

-మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి
-జాబ్‌మేళాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ప్రజాపక్షం/కొణిజర్ల :** మనం ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం తనికెళ్లలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలకల గురుకుల డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్నచూపు ఉన్న దశలో ఎలాంటి చర్చ లేకుండానే మహిళలకు ఓటు హక్కును మన భారతదేశం కల్పించిందన్నారు. ఆర్థికంగా బలోపేతం కాకపోవడమే మహిళల పట్ల ఉన్న వివక్షకు కారణమని గమనించిన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు ప్రారంభించిందన్నారు. చదువులో బాలుర కంటే అధికంగా బాలికలు రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్ల పుడితే గర్వకారణమని చాటిచెప్పేందుకు జిల్లాలో గర్ల్‌ప్రైడ్ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, జిల్లాలో ఎక్కడ ఆడపిల్ల పుట్టిన జిల్లా అధికారి స్వీట్ బాక్స్‌తో వెళ్లి ఆ కుటుంబానికి శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సంక్షేమ హాస్టల్‌లో ఉన్న బాలికలకు అధిక బాధ్యత ఉందని మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునేందుకు చాలా మంది ఎదురు చూస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మీరు రాణించి అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకుని నలుగురికి ఆదర్శం కావాలన్నారు. గత తరాల మహిళలకు చదువుకునేందుకు అవకాశాలు లభించ లేదని తన అమ్మమ్మ పెళ్లి తర్వాత చదువుకున్నారని ప్రస్తుతం తమ కుటుంబమంతా చదువుకుని మంచి స్థానంలో ఉండేందుకు అమ్మమ్మ కారణమని, తన భార్య కూడా యుపిఎస్‌సి రాసి ఢిల్లీలో ఉన్నత బాధ్యతలో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తమమైన ప్రతిభ కలిగిన విద్యార్థినిలు ఉన్నారని వీరికి ప్రైవేటు కంపెనీలలో అవకాశం కల్పిస్తే తప్పనిసరిగా రాణిస్తారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో మహిళలకు ధైర్యం కల్పించి విధులు కేటాయిస్తే వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించి నాలుగు కోట్ల నగదు, మద్యం, బంగారం జప్తు చేసి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణలో కీలకమైన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. మహిళలకు చేయలేని పని అంటూ ఏది ఉండదని మనలో ఉన్న సామర్థ్యంపై నమ్మకం పెంచుకోవాలన్నారు. టీచర్ల విలువ ఎప్పటికీ మరిచిపోవద్దని వారి శ్రమ ఫలితం వృధాకాకుండా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిన్నతనంలో తాను ఏడవ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి టీచర్ బోధన పద్ధతులు మార్చి తనపై తీసుకున్న శ్రద్ధ కారణంగానే తాను నేడు కలెక్టర్ స్థాయికి చేరుకున్నానన్నారు. కలెక్టర్ గురుకుల నిర్వహణ అభివృద్ధి పనులపై సమీక్షించారు. హాస్టల్‌లో ఫర్నీచర్, బుక్స్ కోసం ప్రతిపాదనలు అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి మాధవి, ప్రిన్సిపాల్ రజిత, ఉపాధ్యాయులు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థినిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్ల్ ఫ్రెండ్‌కు స్వాగతం పలికిన అధికారులు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టిన చిట్టితల్లి గర్ల్ ఫ్రెండ్ కు స్వాగతం పలికారు సత్తుపల్లి మండల అధికారులు. మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామానికి చెందిన కీసరి లలిత, రాజేష్ దంపతులకు పాప జన్మించింది. ఈ క్రమంలో పాప పుడితే స్వాగతం పలకాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపులో భాగంగా గర్ల్ ఫ్రెండ్ కు స్వాగతం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్పెషల్ ఆఫీసర్ సునీల్ రెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ కనకదుర్గ, ఎంపిఓలు రాజేష్, లలిత దంపతులను కలుసుకుని శాలువాలతో సత్కరించి, స్వీట్ బాక్స్ అందజేశారు. సిడిపిఓ కనకదుర్గ మాట్లాడుతూ ఆడపిల్లలు మహాలక్షులని, భారంగా కాకుండా బాధ్యతగా పెంచి చదివిస్తే వారే రేపటి మహారాణులన్నారు. కన్నవారికి ఊత కర్రలా నేటి సమాజంలో స్త్రీ మూర్తులే అండగా ఉంటున్నారన్నారు. ఆడ పిల్లలు ఏ విషయంలో తక్కువ కాదని, ఆట, పాటలతో పాటు ప్రతి పనిలో మగవారి కంటే మెరుగ్గా రాణిస్తున్నారన్నారు.



గర్ల్ ఫ్రెండ్ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు మరింత మనో ధైర్యాన్ని నింపేలా చేస్తున్న జిల్లా కలెక్టర్ కి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమ , పంచాయితీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ కల్యాణి, నాగమణి , నాగలక్ష్మి , అలివేలు, మెడికల్ ఆఫీర్, ఏఎన్‌ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్‌తోఫా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పి.వెంకటేష్ ముఖ్యఅతిధిగా హాజరు కాగా ఆయన చేతుల మీదుగా రంజాన్ తోఫాను పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని, ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో




చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ముందుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్‌ముజాహిద్, ఉపాధ్యక్షులు జనాబ్‌షేక్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌసుద్దీన్, మండల కమిటీ అధ్యక్షులు జానాబ్‌షేక్ మొహమ్మద్ రఫీ, కోశాధికారి నాగులమీరా, టౌన్ అధ్యక్షులు షేక్.ఇస్మాయిల్, కమిటీ సభ్యులు, గ్రామ ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/ఇల్లందు:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని ఇల్లందు డీఎస్పీ చంద్రభాను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మండల పరిధిలోని గోల్యా తండా పంచాయతీ బికాలని తండాలో బుధవారం తెల్లవారుజామున స్నిపర్ డాగ్‌తో ప్రతీ ఇంటిని తనిఖీ చేశారు. మాదకద్రవ్యాలు సేవించడం, గంజాయి విక్రయాలు, ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, ఆటో, మాజిక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తాటిపాముల సురేశ్, బోడు, ఆళ్లపల్లి ఎస్సైలు పోగుల సురేశ్, పొడిశెట్టి శ్రీకాంత్, ఈ రితీశ్‌లతో పాటు 60మంది సిబ్బంది పాల్గొన్నారు.



# ట్రైబల్ మ్యూజియం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియంకు సంబంధించిన పోస్టర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ట్రైబల్ మ్యూజియంకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, ఐటిడిఏ పివో, నాయకులు సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం ఘటనపై మంత్రి తుమ్మల దిగ్భ్రాంతి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న భవనం కూలిన ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం భద్రాచలంలో ఆరు అంతస్తుల భవనం కూలి పలువురు మృతి చెందారు. మరి కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలంలో జరిగిన ఘటన సమాచారం తెలుసుకుని జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిథిలాల క్రింద చిక్కుకున్న కార్మికులను రక్షించి వారికి మెరుగైన వైద్యం సాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. భద్రాచలంలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్‌కి సన్మానం

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు వంద పడకల ప్రభుత్వ దవఖానాలో ప్రభుత్వ వైద్యులు గా నియమితులై వైద్య సేవలను ప్రారంభించిన మణుగూరు ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ మార్తి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు యువ డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మండల నాయకులు గాండ్ల సురేష్, బోజ్జా త్రిమూర్తులు, పల్లపు నాగేశ్వరావు, ఎండి యాకూబ్ ఆలీ, తుపూడి శ్రీనివాస్, శ్రీరాముల పెద్దులు తదితరులు పాల్గొన్నారు.



# కెజిబివి పాఠశాలను సందర్శించిన డిఇఓ

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల కేంద్రం ఎర్రుపాలెంలోని కెజిబివి పాఠశాలను బుధవారం డిఇఓ సోమశేఖరశర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినులతో మాట్లాడారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. బాగా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఇఓ, ఎస్‌డి కె.సరిత తదితరులు ఉన్నారు.



# జమలాపురం బ్రహోత్సవాలకు డిప్యూటీ సిఎం భట్టికి ఆహ్వానం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రిసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు జరుగనున్న స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆహ్వానపత్రికను డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు దేవాలయ పాలక మండలి అందించారు. బుధవారం హైద్రాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక ఇచ్చి స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందించి స్వామి వారి బ్రహోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఇ.శ్రీధర్‌ను మార్యదపూర్వకంగా కలిసి శ్రీవారి బ్రహోత్సవాల ఆహ్వానపత్రికను అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఈఓ జగన్మోహన్‌రావు, ప్రధాన్చాకులు ఉప్పల శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.



# 28న మోరంపల్లిబంజర్ బహిరంగ సంత వేలం పాట

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఈనెల 28వ తేదీన మోరంపల్లిబంజర్ సంత వేలం పాట నిర్వహించడం జరుగుతుందని మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి బి భవాని అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మోరంపల్లిబంజర్ సంత పాట శుక్రవారం ఉదయం 11గంటలకు మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో పంచాయితీ ప్రత్యేక అధికారి ఆర్ శంకర్, డివిజనల్ పంచాయితీ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను వారం వారం నిర్వహించు పశువుల సంత, కూరగాయల సంత, బందెలదొడ్డి బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటేలా ఏర్పాట్లు

**-ఓపెన్ స్పేస్‌లో పార్కింగ్, రిటైల్ బిజినెస్**
**-పనులను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మహిళా మార్ట్ ప్రత్యేకత చాటేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధ వారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సిక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనం వద్ద పనులను అదనపు కలెక్టర్ డా।। పి. శ్రీజతో కలిసి పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్‌లో పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, ఓపెన్ స్పేస్‌లో టైల్స్ వేసి రిటైల్ బిజినెస్ క్రింద ఫుడ్, టీ స్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసు కోవాలన్నారు. మహిళా మార్ట్ వద్ద గ్లాస్ ఎంట్రీ ఏర్పాటు చేయాల న్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని నిటుగా మెయింటెన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్‌లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారు చేసిన పదార్థాలను విక్రయించడం జరు గుతుందని, ఉత్పత్తి వివరాలు, తయారీ విధానం, విక్రయించే మహిళా గ్రూప్ స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలన్నారు. మహిళా మార్ట్ మొదటి అంతస్తులో ఉన్న రూములను మార్కెట్ డిమాండ్ ప్రకారం ఉప యోగంలోకి తీసుకు రావాలన్నారు. మార్ట్‌లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు ఉండాలని, మార్ట్‌లో పనిచేసే సిబ్బందికి లంచ్ రూము, ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా మార్ట్‌లో బిల్లింగ్ విధానం, స్టాకింగ్ తది తర అంశాలపై మహిళలకు శిక్షణ అందించాలని, డి మార్ట్ విధానంలో ఇక్కడ బిల్లింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. మార్ట్ వద్ద ఎల్ఈడి లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మంజిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్, డిజైన్ తయారు చేయాలని, ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లో అనుసరిస్తున్న మోడల్స్‌ను పరిశీలించి మహిళా మార్ట్ ప్రత్యేక తగా ఉండేలా తయారు చేయాలన్నారు. మహిళా మార్ట్‌ను వ్యాపార ధృక్పథంతో లాభాలు వచ్చేవిధంగా నడపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్‌డివో నూరుద్దీన్, పంచాయ తీరాజ్ ఈఈ వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ విద్యార్థినికి అభినందనలు




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మంగళవారం ప్రకటించిన నవోదయ ఫలితాలలో స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్ విద్యార్థినీ బి చరితని బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్, ఉపాధ్యాయులు తోటి విద్యార్థిన్నీ శాలువా మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ బి చరితని అభి నందించారు. ఈసందర్భంగా బిఎన్ఆర్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణానికి అనుమతులిచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** స్థానిక బోనాల వారి వీధిలో నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్తుల భవనం కుప్పకూలిపోవడంపై తగిన విచారణ చేపట్టి అనుమతులు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ డివిజన్ కమిటి డిమాండ్ చేసింది. ఈ మేరకు డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న యజమాని శ్రీపతి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు పారారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. శిధిలాల క్రింద సుమారు ఆరుగురు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందని, శిధిలాల క్రింద ఉన్న వారిని రక్షిం చాలని, సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణం కూలడానికి గల కారణాలపై విచారణ జరిపి అనుమతులు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షపడేలా చూడాలన్నారు. పలు మార్లు ప్రజలు ఈ భవన నిర్మాణంపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం దురదృష్టమని, తద్వారా నిండు ప్రాణాలు బలైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇండ్ల గ్రౌండింగ్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**-మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం చేయాలి**
**-మంజూరైన ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలి**
**-ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మండలాల్లోని పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన చాంబర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అదనపు కలెక్టర్ డా।। పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికా రులతో సమీక్షించారు. ప్రతి మండల కేంద్రంలో చేపట్టిన మోడల్ ఇంది రమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పైలెట్ గ్రామాల్లో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతుల వివరాలపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850 మంది లబ్ధిదారుల్లో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369 మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయలు రుణం అందించాలని నిర్ణయించామన్నారు. వారం రోజుల వ్యవధిలో వీరందరికి రుణాలు అందించేలా జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల కేంద్రాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌజ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఆరు మండల కేంద్రాల్లో పనుల పురోగతి చాలా నెమ్మదిగా ఉందని పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని లేని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ రద్దు చేసి ఇతరులకు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న మోడల్ నిర్మాణ పనుల వద్ద లబ్ధిదా రులతో సమావేశం నిర్వహించి తక్కువ ఖర్చుతో మంచి ఇల్లును ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమని ప్రారంభించిన ఇండ్లు ఎట్టి పరిస్థితిల్లో మధ్యలో ఆగిపోవడానికి వీలు లేదని ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించా లన్నారు. పంచాయతీ కార్యదర్శి ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. గ్రామాల్లో ఒంటరి మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఇంటికి సంబంధిత ఎంపిడివో, ఎంపివో లేదా పంచాయతీ కార్యదర్శి బాధ్యత తీసుకుని నిర్మాణ పనులు జరిగేలా చూడాలన్నారు. లబ్దిదారుల ఇంటి నిర్మాణాలకు మార్కింగ్ చేసి త్వరగా పనులు ప్రారం భించేలా చూడాలన్నారు. జిల్లాలో మంజూరైన 850 ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రౌండింగ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ 1, ఎల్ 2 విభాగాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పూర్తి వివరాలు అందించాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావా లని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, హౌజింగ్ ఈఈ భూక్యా శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటరెడ్డి, డిపివో ఆశాలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు తోఫా కిట్ల అందజేత

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లింలకు తోఫా కిట్లు అందిస్తుందని బీజేపీ రాష్ట్ర మైనార్టీ ఈసీ సభ్యులు షేక్ షర్ఫుద్దీన్ పేర్కొ న్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డారు. యావత్ దేశ వ్యాప్తంగా నరేంద్రమోడీ పేద ముస్లింలకు కిట్లు ను అందించే కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. దాదాపు 35 లక్షల మందికి ఈ కిట్లు అందించే కార్యక్రమం ను చేప ట్టినట్లు తెలిపారు. ప్రతీ ముస్లిం రంజాన్ ను ఘనంగా నిర్వహించుకోవాలని మోడీ తోఫా కిట్ల ను అందిస్తున్నట్లు తెలిపారు. మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకులాల్లో దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/పెనుబల్లి:** మహాత్మాజ్యోతిభా పూలే గురుకులాల్లో 6, 7, 8, 9 వ తరగతుల్లో (ఇంగ్లీష్ మీడియం) మిగిలిపోయిన ఖాళీ సీట్ల భర్తీకి బిసి, ఎస్సీ, ఎస్టీ, ఓసి/ఈబిసి లకు చెందిన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు కుంచపర్తి మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల బాలుర విద్యాలయం ప్రిన్సిపాల్ కాసాని శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20వ తేదీన ఆదివారం జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతందని తెలిపారు. దరఖాస్తు చేయుటకు క్రింది వెబ్ సైట్‌ను సందర్శించాలనిఆన్‌లైన్‌లో 31032025 వరకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# హాస్టల్స్, రైస్ మిల్లుల తనిఖీ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** జిల్లా పౌర సరఫరాల అధి కారి కె.చందన్ కుమార్ సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి మండలాల్లో బుధవారం పర్యటించారు. కల్లూరు మండలంలోని టీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ హాస్టల్ ని తనిఖీ చేసి, వంటగది, కూరగాయలు, బియ్యం తదితరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను కలిసి రోజువారీ మెనూ, పరిశుభ్రత తదితరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై ప్రిన్సిపాల్‌తో చర్చించారు. అదే విధంగా వేంసూరు, ఆడసర్లపాడు శ్రీ లక్ష్మీ గణపతి రైస్ మిల్లును తనిఖీ చేసి, మిల్లర్ కు పలు సూచనలు చేశారు. అదే విధంగా సత్తుపల్లి పట్టణ డీలర్లు, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచా ర్జ్‌తో సన్నబియ్యం పంపిణీపై సమావేశం నిర్వహించారు. బియ్యం పంపిణీలో ఎటువంటి అవక తవకలు జరగకూడదని పేద ప్రజలకు సన్న బియ్యం చేరాలని ఆదేశించారు. ఆయన వెంట పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఉన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్




**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అధికారం చేపట్టిన తరువాయి మరిచా రని సీపీఐ (ఎం) జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు ఆరోపిం చారు. బుధవారం పెనుబల్లి మండల పరిధిలోని వి.యం.బంజర పట్ట ణంలో గల చలమాల సూర్యనారాయణ భవనంలో సీపీఐ (ఎం) మండల కమిటి సభ్యులు చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో పాల్గొన్న విఠల్ రావు మాట్లాడుతూ గద్దె నెక్కి ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. హామీలపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తుంటే తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చట్టబద్ధంగా, శాంతియుతంగా హైదారా బాద్ లో ఆందోళనలు చేస్తున్న ఆశాలను, వి.ఓ.ఏ.లను అడ్డుకొని మహి ళలని చూడకుండా ఈడ్చుకెళ్లి అరెస్టు లు చేయడం హేయమైన చర్య అని తక్షణమే రేవంత్ రెడ్డి సర్కారు క్షమాపణ చెప్పాలని విఠల్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, మండల కమిటీ సభ్యులు కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, భూక్యా ప్రసాద్, చిలకా రామచంద్రుడు, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్‌పెక్టర్



**ప్రజాపక్షం/ఇల్లందు:** ఏరియాలోని 39మెగా వాట్స్‌ల సోలార్ పవర్‌ప్లాంట్ ను వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్లు సీ.హెచ్.రామాంజనేయులు, ఎ.రాజు సందర్శించారు. ఈ మేరకు సోలార్‌ప్లాంట్‌లో పాటిస్తున్న భద్రత నియమాలను సిబ్బందిని అడిగి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఇన్‌పర్టర్ గది, బ్యాటరీ గది, స్విచింగ్ యాడ్, ఇతర ప్రదేశాలను తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు తెలిపారు. విధిగా రక్షణ సూత్రాలను పాటించి ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీపీపీ డీజీఎం ఎస్.శ్రీనివాస్, సౌరశక్తి ఎస్ఈ కేశవరావు, ఏరియా ఇంజినీర్ ఆర్‌వి నరసింహరాజు, ఎం.నాగరాజు, వర్క్‌షాప్ డీజీఎం వీరానాయక్, అధికారులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలను సంతోషంగా ఉంచేందుకే తోఫా పంపిణీ




సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయూం ఖురేషి అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని ఉమ్మడిపెనగడప బిజిలిలోని 75 మందికి, సుజాత నగర్ మండల పరిధిలోని 150 మంది ముస్లీం కుటుంబాలను గుర్తించి వారికి పండుగ తోఫాను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు ఆయన సన్నిహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణీకి తమ సహకారాన్ని అందించారన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతీ ఒక్కరూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలను జరుపుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టకోకుండా ముస్లీం పేద కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు కుల, మతాల పేరుతో ప్రజల మధ్య వైశమ్యాలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, వీటిని ప్రజలు గమనించి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, టిఎన్ఆర్ బాధ్యులు తాండ్ర బుచ్చిబాబు, కొదుమూరి పుల్లారావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా ధస్రు, కొమారి హనుమంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వరరావు, హనీఫ్, అల్లాహ్ బక్షా, కృష్ణ, నీదాల సుధాకర్, తాజుద్దీన్, మున్నే సంజీవరావు, బద్దారావు, ఉదయ్ భాస్కర్, రవి, శ్రీను, ఖాసీం, రహీం, జానీ, జయచందర్ తదితరులు పాల్గొన్నారు. రైతు సంఘం నాయకులు తాళ్లూరి ధర్మారావు, వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, మేకల వెంకటేష్, లావుడ్యా గోపి, చౌహాన్, మూడ్ గణేష్, దండు నాగేశ్వరరావు, శ్రీను, వెంకన్న,సత్యం, రాజేష్,డా. అవినాష్, సాహేబ్, పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం సోదర కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సంఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

ప్రజాపక్షం/భద్రాచలం : పట్టణంలో ఆరు అంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌సి డా.తెల్లం వెంకట్రావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటన జరిగిన తీరు, సహాయక చర్యలపై కలెక్టర్‌కు ఫోన్ చేసి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి శిథిలాలను తొలగించాలని, శిథిలాల క్రింద మనుష్యులు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని, తొలగించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిస్థితిని బట్టి వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## నేడు బార్ అసోసియేషన్ ఎన్నికలు

-పోటా పోటీ ప్రచారం





ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ : ఖమ్మం బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 816 మంది ఓటర్లు ఉన్నారు. అధ్యక్ష పదవి బరిలో ఉన్న సుగ్గల వెంకటేశ్వరరావు గుప్తా, వెంకటేశ్వరరావు, అయ్యదేవర విజయ రాఘవ గెలుపు కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఉపాధ్యక్ష పదవికి ఎస్‌కె జానిమియా, ఎం రవిప్రసాద్, మోతుకూరి విజయశాంతి, ప్రధాన కార్యదర్శి పదవికి గద్దల దిలీప్ కుమార్, తెల్లాకుల రమేష్‌బాబు, గ్రంథాలయ కార్యదర్శి పదవికి దేవరకొండ కళ్యాణి, సింగారపు రాంబాబు, క్రీడల కార్యదర్శి పదవికి కెవివి లక్ష్మి , దరావత్ రాందాస్ నాయక్ లు పోటీ పడుతున్నారు. మూడు పదవులు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల అధికారిగా సర్వదేవభట్ల సోమశేఖర శర్మ వ్యవహరిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది.

# రైతులను విస్మరించిన ప్రభుత్వాలు




ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రైతులను విస్మరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. రైతాంగ పోరాటాల ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన సుందరయ్య భవన్‌లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశంలో పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు లు మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆకర్షితులై ప్రజలు ఓట్లు వేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పూర్తిగా అందలేదన్నారు. రైతు పండించిన పసుపు, మిర్చి, వరి పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టిపెట్టాలన్నారు. దేశంలో నూటికి 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడ్డారని వారికి సరైన సదుపాయాలు, గిట్టుబాటు రాకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ప్రతి రోజు 36 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే దానికి కారణం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అన్నారు. ప్రపంచ దేశాల్లో వ్యవసాయ రంగానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే మోడీ ప్రభుత్వం మాత్రం సబ్సిడీలు ఇవ్వకుండా అంబానీ, అదానీలకు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు రెండు లక్షలు పైన ఉన్న అప్పుకు సంబంధించి రుణమాఫీ చేయడం లేదని విమర్శించారు. ఇటీవల వడగండ్ల వానతో తీవ్రంగా పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతుకు కొత్త ట్రాక్టర్ ఇవ్వండి

-రూ. 20వేలు చెల్లించండి -వినియోగదారుల ఫోరం తీర్పు

ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ : పాత ట్రాక్టర్ స్థానే కొత్త ట్రాక్టర్ ఇవ్వడంతో పాటు ఖర్చులు, పరిహారం క్రింద రూ. 20వేలు చెల్లించాలని వినియోగదారుల ఫోరం తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే... తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన ముప్వా కృష్ణార్జున్‌రావు అనే రైతు క్రిమిసంహారక మందులు పిచికారి చేసే మౌంటెడ్ స్ప్రేర్ 500 లీటర్ల ట్యాంకు కలిగిన ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. సిగ్నెటరి కంపెనీ డీలర్ వద్ద కొనుగోలు చేసిన ఈ మౌంటెడ్ స్ప్రేర్ సరిగ్గా పనిచేయకపోవడంతో కంపెనీని సంప్రదించాడు. కంపెనీ పలుమార్లు మరమ్మతు చేసిన తర్వాత కూడా ఉపయోగపడలేదు. దీనితో రైతు ముప్వా నాగేశ్వరరావు తెల్లాకుల రమేష్‌బాబు ద్వారా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించాడు. ఇరు వాదనలు విన్న వినియోగదారుల ఫోరం సభ్యులు వి. మాధవిలత, వి. లలిత లు రైతుకు కొత్త ట్రాక్టర్ స్ప్రేర్ ఇవ్వడంతో పాటు ఖర్చుల క్రింద రూ. 10వేలు, పరిహారం క్రింద రూ. 10వేలు ఇవ్వాలని తీర్పునిచ్చారు.

# చైన్ స్నాచర్ అరెస్ట్

-పరారీలో మరొకరు..
-చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ హరితను అభినందించి, రివార్డ్ అందించిన ఏసిపి రఘు




ప్రజాపక్షం/సత్తుపల్లి: కూలీ పనులు చేసే ముగ్గురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడి వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ప్రవృత్తిగా దొంగతనాలను ఎంచుకున్నారు. ఈ క్రమంలో ముగ్గురు దొంగ స్నేహితులలో ఒకరు దొంగతనాలు చేసేందుకు రెక్కీ నిర్వహించడానికి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు, సిఐ ముత్తులింగం ఆదేశాలతో కల్లూరు ఎస్సై హరిత చాకచక్యంగా వ్యవహరించి, దొంగను ఒడిసిపట్టి ఊసలు లెక్కించేలా చేశారు. బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఏసిపి రఘు మాట్లాడుతూ ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం నామవరం గ్రామానికి చెందిన మూడు రమేష్, మూడు గణేష్ , వెంకటాద్రిగూడెంకి చెందిన కిరణ్ అనే ముగ్గురు స్నేహితులు చెడు వ్యసనాలకు బానిసై వ్యవసాయ కూలీ పనులు ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, జల్సా ఖర్చులకు కోసం దొంగతనాలు అలవాటు పడ్డారని, ఈ క్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలం కిష్టారం వై జంక్షన్ వద్ద బైక్ పై వెళ్తున్న ఓ మహిళ మెడలోని సుమారు 25 గ్రాముల బరువు గల రూ. 75,000 విలువైన బంగారు పుస్తెలతాడు, యాతాలకుంట గ్రామంలో వరండాలో నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి సుమారు 5 గ్రాముల బరువు గల రూ.15,000/ వేల విలువైన బంగారు బిళ్ళల గోలుసుని దొంగిలించారని, అదే విధంగా కల్లూరు మండలంలోని కప్పల బంధం రోడ్డులో నివాసం ఉంటున్న ఓ విశ్రాంత ఉపాధ్యాయుడి మెడలోని సుమారు 25 గ్రాములు బంగారు చైన్, కొర్లగూడెం గ్రామంలో మహిళ రోడ్డుపై పనిచేసుకుంటుండగా ఆమె మెడలోని 20 గ్రాముల బంగారు చైన్ లాక్కొని పారిపోయారని తెలిపారు. దొంగ స్నేహితుల్లో ఒకరైన రమేష్ కల్లూరు మండలంలో చేసిన రెండు దొంగతనాలకి సంబంధించిన బంగారం ను అమ్ముకుని సొమ్ము చేసుకొనుటకు దుపరి దొంగతనాలు చేయుటకు రెక్కీ నిర్వహించడానికి రాగా, కల్లూరు ఎస్సై కవిత నేతృత్వంలో సిబ్బంది,సి.సి.ఎస్ వారి సహకారంతో చాకచక్యంగా దొంగను పట్టుకున్నారు. పోలీస్ వారి విచారణలో గణేశ్ తో కలిసి చేసిన దొంగతనాలను ఒప్పుకున్నాడని తెలిపారు. సదరు రమేష్ వద్ద నుంచి కప్పలబంధం రోడ్డు లో దొంగిలించిన సుమారు 25 గ్రాములు బంగారు చైన్, కొర్లగూడెం గ్రామంలో దొంగిలించిన సుమారు 20 గ్రాముల బంగారు నాన్ తాడు ని స్వాధీన పరచుకున్నామని, అలాగే గతంలో సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 2 కేసులలో దొంగిలించిన బంగారు గొలుసులను అమ్ముకోగా, రమేష్ వాటా గా వచ్చిన డబ్బుల్లో ఖర్చుపెట్టుకోగా మిగిలిన డబ్బులు సుమారు 30 వేల రూపాయలను సదరు మూడు రమేష్ వద్ద నుంచి స్వాదీన చేసుకుని ముద్దాయిని కోర్టుకు రిమాండ్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన ముద్దాయి గణేష్ కోసం కల్లూరు పోలీస్ వారు గాలింపు చర్యలు చేపట్టారన్నారు. సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తిలింగయ్యని, ఎస్సై హరితని, కల్లూరు పోలీస్ సిబ్బందిని, కల్లూరు ఏసిపి రఘు అభినందించి, రివార్డ్‌లు అందజేశారు.

## జీ తెలుగు డ్రామ జూనియర్స్‌కు గుణ ఎంపిక

-పలువురు అభినందనలు



ప్రజాపక్షం/ఖమ్మం : జీ తెలుగు ఛానల్ నిర్వహించిన డ్రామ జూనియర్స్ విభాగానికి జరిగిన పోటీలో ఖమ్మం నగరానికి చెందిన మొగిలి గుణ ఎంపికయ్యాడు. ఇటీవల జీ తెలుగు టివి ఛానల్ నిర్వహించిన ఈ పోటీలో తెలుగు రాష్ట్రాల నుంచి ఐదు వేల మందికి పైగా చిన్నారులు పాల్గొనగా 30 మందిని ఎంపిక చేశారు. 30 మందిలో ఖమ్మం జిల్లా నుంచి గుణ ఒక్కడే ఎంపిక కావడం విశేషం. గుణ ప్రస్తుతం ఖమ్మం కరుణగిరిలోని ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నాడు. గుణ తండ్రి మొగిలి గుణాకర్ కళా రంగంలో మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రాణిస్తున్నాడు. ఒక వైపు చిన్నతనం నుంచే నృత్య ప్రదర్శనలు చేస్తూ గుణ తన ప్రతిభను కనబరుస్తున్నాడు. గుణను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. బుల్లితెరపై మంచి ఉజ్వల భవిష్యత్తు గుణకు ఉందని జబర్దస్త్ నటుడు భాస్కర్ కితాబునిచ్చాడు.

## క్యాన్సర్ వ్యాధి బాలుడికి కందాల పరామర్శ



ప్రజాపక్షం/కూసుమంచి : మండలం లోని ముత్యాల గూడెం గ్రామానికి చెందిన చేగొమ్మ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను మనుమడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో హైదరాబాద్ బసవ తారకం హాస్పిటల్ చికిత్స పొందుతున్న బాలుడు మరియు అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య విషయం తెలుసుకొని వారి సభ్యులను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, వెంట వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ భర్త ఉడుగు వెంకటేశ్వర్లు, చేగమ్మ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ బడేటి శీను హాస్పటల్ స్టాఫ్ స్థానికులు నాయకులు ఉన్నారు.